క్లుప్తంగా

శ్రీకృష్ణ మందిరానికి ఎమ్మెల్యే రూ.లక్ష విరాళం



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి రూరల్: కొత్తపేట గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ మందిరానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.లక్ష విరాళం ప్రకటించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. యాదవ సంఘం నాయకులు రాముయాదవ్, ప్రవీణ్, మల్లయ్యయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ.రంగయ్య, రామచంద్ర, రంగయ్య, ఓబన్న, రాజన్న, వెంకట్రాముడు, రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

మెగా హౌసింగ్ డేకు ఏర్పాట్లు చేయండి

గుంతకల్లుటౌన్: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వాటిని మే రెండో వార ంలో ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధికారులకు సూచించారు. శనివారం ఆయన జగనన్నలేఔట్–6లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు చివరిదశలో ఉన్న ఇళ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని హౌసింగ్, వార్డు అమినిటీ కార్యదర్శులకు సూచించారు. మెప్మాసిబ్బంది ద్వారా సంఘాల్లోని సభ్యులైన లబ్ధిదారులకు వేగవంతంగా బ్యాంకు రుణాలిప్పించాలన్నారు.

బాధ్యతగా పనిచేయండి



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

గుత్తి రూరల్: గ్రామ వలంటీర్లుగా ఎంపికైన వారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బ్రాహ్మణపల్లి, మాముడూరు గ్రామాల్లో నూతనంగా ఎంపికైన గ్రామ వలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీడీఓ మాట్లాడుతూ వలంటీర్లుగా ఎంపికైన వారు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందజేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, కార్యదర్శి ధనలక్ష్మి ఉన్నారు.

రేపు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

యల్లనూరు: మండలంలోని కోడుమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.


డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం



చిన్నపొలమడలో ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

తాడిపత్రి అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి శనివారం తెలిపారు. శనివారం ఆమె అధ్యాపకులతో కలిసి చిన్నపొలమడ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రచారం నిర్వహించారు. ఇంటర్ పాసైన విద్యార్థులు ఈనెల 10లోగా కళాశాల కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. బీఏ, బీకామ్ జనరల్, బీకామ్ కంప్యూటర్స్, బీఎస్సీ(ఎంపీసీఎస్),బీఎస్సీ(బీజెడ్‌సీ) కోర్సులు ఉన్నాయని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుందన్నారు. అధ్యాపకులు డాక్టర్ విశ్వనాథరావు, డాక్టర్ ఎస్ సవిత దేవి పాల్గొన్నారు.

మోడల్ ఈఏపీ పరీక్ష



మోడల్ పరీక్షకు హాజరైన విద్యార్థులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంసెట్ ఈఏపీ సెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. మొత్తం 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా లబ్ధి

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: కులమత, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గుండాల తండాలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాలయ్యాయి. విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం జగనన్న ఎనలేని కృషి చేశారని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి జగనన్న రైతుల శ్రేయస్సు కోసం సొంత గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, మందులు మొదలుకొని ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలను సైతం అందజేస్తున్నారన్నారు. రైతన్నలు పండించిన పంటలను సైతం రైతు భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎంపీడీఓ జాషువా, ఎంపీపీ బీబీ మాధవి, సర్పంచ్ మోతమ్మ, ఎంపీటీసీ శీలమ్మ, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రావు, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, సింగిల్ విండో ప్రెసిడెంట్ సుంకిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, కసాపురం మాజీ సర్పంచ్ తిక్కస్వామి, రమేష్ నాయక్, ఈసూనాయక్, వెంకటేష్ నాయక్, శీనానాయక్, నాగరాజు నాయక్, చంద్రకాంత్ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు వినోద్ కుమార్‌రెడ్డి , వంశీయాదవ్, కొంగనపల్లి ఎంపీటీసీ హరి, నెలగొండ మాజీ ఎంపీటీసీ జయరామిరెడ్డి, యోగానందరెడ్డి, లాలూ నాయక్, సోమశంకర్ నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



సంక్షేమ లబ్ధి తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

చదువుతో ఉజ్వల భవిష్యత్తు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: చదువుతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం ఆమె కుమ్మనమల, తురకవారిపల్లి కొండుగారికుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి చదువు అని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు కింద పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యా రంగంలో అనే మార్పులను తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియాన్ని జగనన్న ప్రవేశపెడితే ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని ప్రజలు గమనించారన్నారు. పేదల పిల్లలు కూడా ఇంగ్లిషు మీడియంలో చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవడాలని జగనన్న ఆకాంక్షించారని తెలిపారు. ఒక రూపాయి ప్రభుత్వం వద్ద ఉంటే అది పేదవారి సంక్షేమానికి ఎలా ఉపయోగించాలని ఆలోచించే జగనన్నకు మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక దుష్ట చతుష్టయం కక్ష్య కట్టినట్లు ప్రవర్తిస్తూ అవాస్తవాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, మడ్డిపల్లి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు కాటం శ్రీదేవి, రామాంజులరెడ్డి, ఎంపీటీసీ రంగమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నాగేష్, రామకృష్ణ, ఓబుశేషు, మారుతి, ప్రభాకర్, సుధాకర్, పెద్దిరాజు, రామ ఓబుళపతి, శీన, నారాయణ స్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.

నారసింహుడికి ప్రత్యేక పూజలు



నరసింహస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: తిమ్మనచెరువు గ్రామ సమీపంలో కొండపై వెలసిన వజ్రగిరి నరసింహస్వామిని శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. స్వామి వారి తిరునాల ముగింపు సందర్భంగా ఆయన క్షేత్రానికి విచ్చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. క్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

గుత్తి: కుక్కను తప్పించబోయి బైక్‌పై నుంచి పడి ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు..కొత్త చెరువు గ్రామానికి చెందిన శివ కుమార్ బైక్‌పై పని మీద పాత కొత్త చెరువు నుంచి గుత్తికి బయలు దేరాడు. అయితే మార్గం మధ్యలోని గుత్తి చెరువు కట్ట వద్ద రోడ్డుకు అడ్డంగా కుక్క వచ్చింది. కుక్కను తప్పించబోయి బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో శివకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గుత్తి: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. నవరత్నాల స్కీమ్‌లో భాగంగా 90 డేస్ పథకంలో మొత్తం 315 మందికి ఇంటి స్థలాలు మంజూరయ్యాయి. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని సుమారు 35 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలు నిర్మిస్తున్నారన్నారు. తహసీల్దార్ మహబూబ్ బాషా, మార్కెట్ యార్డు చైర్మన్ సుసీలాయాదవ్, ఎంపీపీ విశాలాక్షి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఆర్డీఓ రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, ఎండీఓ చిత్రా శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం 285 మంది పేదలకు ఇంటి పట్టాలు, మరో 30 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. హౌసింగ్ డీఈ రామకృష్ణారెడ్డి, ఏఈలు వెంకటేశ్వర్లు, రవి కుమార్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆర్‌బి సందీప్, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు గురు ప్రసాద్ యాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి, సీపీ రంగారెడ్డి, నిర్మలా రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఇంటి పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

థ్యాంక్యూ సీఎం సార్

గుంతకల్లుటౌన్: తోలుబొమ్మలాటవాళ్లకు బీసీ–బీ కులస్తులుగా గుర్తించి ఉత్తర్వులు(జీఓ.ఎం.ఎస్–08)జారీ చేసిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ సంచార జాతుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని ఏపీ సంచార జాతుల సంఘం, ఏపీ తోలుబొమ్మలాట సంఘం ప్రతినిధులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. 75 యేళ్లుగా కుల గుర్తింపు లేకుండా అన్ని రకాలుగా ఇబ్బందులకు గురైన తోలుబొమ్మలాట కులస్తులను బీసీ–బీలుగా గుర్తించినందుకు ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, తోలుబొమ్మలాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.మల్లికార్జున తెలియజేశారు. ఆయా కుల సంఘాల నాయకులు రాఘవేంద్ర, రాజశేఖర్, సుమిత్ర, లక్ష్మి, రేణమ్మ, భాగ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మస్తాన్, నాయుడులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో లక్ష్యం సాధించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ మధుసూదన్

తాడిపత్రి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లక్ష్యాలు సాధించాలని నియోజకవర్గ హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్, అనంతపురం ఆర్డీఓ మధుసూదన్ అధికారులను ఆదేశించారు. శనివారం హౌసింగ్ డేలో భాగంగా ఆయన సజ్జలదిన్నె జగనన్న కాలనీ లే అవుట్ 1, 2లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన హౌసింగ్ అధికారులు, మున్సిపల్ డీఈ, సచివాలయ వార్డ్ అమినిటీస్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నత్తనడకన సాగితే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. రోజూ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కన్పించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనుల్లో అంతరాయం కలుగకుండా అవసరమైన ముడి సరుకును కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉంచుకునేలా చూడాలన్నారు. తహసీల్దార్ మునివేలు, హౌసింగ్ డీఈ షాషావలి, మున్సిపల్ డీఈ వెంకట సుబ్బయ్య, హౌసింగ్ ఏఈ సంధ్యారాణి, పబ్లిక్ హెల్త్ ఏఈ రేవంత్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. శనివారం యర్రగుంట్ల జగనన్న లేఅవుట్‌లో హౌసింగ్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళ సంఘాలు ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. ఎంపీడీఓ విజయ భాస్కర్, హౌసింగ్ ఏఈ విజయ భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిపత్రి: నందలపాడు సమీపంలోని పెన్నానది నుంచి శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను పట్టుకుని వాహన డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. ట్రాక్టర్లను రూరల్ పోలీస్ స్టేషన్‌ను తరలించామని పేర్కొన్నారు.

అకాల వర్షంతో వరి పంటకు నష్టం


గుత్తి రూరల్: రజాపురం గ్రామంలో ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వైటీ.చెరువు ఆయకట్టు కింద రజాపురం గ్రామానికి చెందిన రైతులు సుమారు 150 ఎకరాల్లో వరి సాగు చేశారు. అయితే గత రెండు రోజుల క్రితం భారీగా కురిసిన వర్షాలకు నీరు పొంగి ప్రవహించడంతో వరి పైర్లు వంగిపోయాయి. మొత్తం నీట మునిగి రూ.80వేలు నష్టం వాటిల్లిందని రైతు సుధాకర్ నాయుడు వాపోయాడు. అదే విధంగా మరో పది మంది రైతులకు చెందిన వరి పంటలకు కూడా నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు సచివాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు.

ఘనంగా బండిశిల తిరునాల



సుంకులమ్మ గుడి వద్ద భక్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: గుత్తిఅనంతపురం సమీపంలో వెలసిన సుంకులమ్మ, ముత్యాలయ్య ఆలయం వద్ద జరిగే బండిశిల తిరునాల శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గుత్తిఅనంతరం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సుడిబండి రథాన్ని తొలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎద్దుల బండ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయం పక్కల గాజుల దుకాణాలు, తినుబండారాల దుకాణాలు వెలిశాయి. పామిడి రూరల్ సీఐ రామకృష్ణ, పెద్దవడుగూరు, యాడికి ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



విజేతలతో నిర్వాహకులు

గుత్తి రూరల్: ఊబిచెర్ల గ్రామంలో కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠోత్సవాల రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. శనివారం జరిగిన న్యూ కేటగిరి విభాగంలో నంద్యాల జిల్లా పెద్ద కొట్టాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలు ప్రథమ, పెంచలపాడుకు చెందిన శివకోటి వృషభాలు ద్వితీయ, ఊబిచెర్లకు చెందిన పూల గోవిందు వృషభాలు తృతీయ, మేడిమాకులపల్లికి చెందిన తోట తిరుపాల్ రెడ్డి వృషభాలు నాల్గవ, బుక్కరాయసముద్రంకు చెందిన శంకర్‌నాయక్ వృషభాలు ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.50వేలు, రూ.40 వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10, రూ.5వేల నగదును అందజేశారు. సర్పంచ్ చిదంబరి, నిర్వాహకులు రామరంగారెడ్డి, లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో రేపటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

గార్లదిన్నె: స్థానిక గ్రంథాలయంలో ఈనెల 8 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి శిరీష శనివారం పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వేసవి విజ్ఞాన శిబిరానికి సంబంధించి పోస్టర్లు విడుదల చేశారు. ఎంపీడీఓ విజయ భాస్కర్, ఎంఈఓ చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: స్థానిక గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే నెల 11 వరకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులకు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, పుస్తక పఠనం, క్యారమ్ బోర్డు, చెస్ డ్రాయింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు.

బుక్కరాయసముద్రం: స్థానిక గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే నెల 11 వరకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ తేజోత్స్న తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల గ్రంథాలయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గార్లదిన్నె: వేసవి విజ్ఞాన శిబిరం పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక గ్రంథాలయంలో ఈనెల 8 నుంచి జూన్ 11వ తేదీ వరకూ నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి సీ వెంకటలక్ష్మి శనివారం తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాడిపత్రి అర్బన్: సోమవారం నుంచి జూన్ 11 వరకూ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. శనివారం ఎమ్మార్సీ భవనంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత ఔదార్యం



ముంతాజ్‌కు నగదు అందిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ చిన్నారిని ఆదుకునేందుకు వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత హీరాపురం ఫయాజ్‌బాషా ముందుకొచ్చారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని నందలపాడుకు చెందిన షెక్షావలి హమాలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. షేక్షావలి కూతురు షేక్ షబీరా బేగం(9) నందలపాడులోని ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. ఇటీవల షబీరాకు తీవ్ర జ్వరం రావడంతో అనుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా బ్లడ్ క్యాన్సర్‌గా తేలింది. దీంతో హుటాహుటిన షబీరాను బెంగళూరులోని సెయింట్ జాన్స్ అనుపత్రికి తీసుకెళ్లగా వైద్యం కోసం రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. విషయం తెలుసుకున్న ఫయాజ్‌బాషా ట్రస్టు చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాషా చిన్నారి అవ్వ ముంతాజ్‌కు శనివారం రూ.25 వేలు నగదు అందించారు. కౌన్సిలర్లు రియాజ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ మహబూబ్‌బాషా, నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో మెరిసిన పేద విద్యార్థులు

గుత్తి: టెన్త్ ఫలితాల్లో గుత్తి మున్సిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా మొత్తం 1333 మంది పరీక్షలు రాయగా (67 శాతం) 903 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రవినాయక్ తెలిపారు. ఏపీ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 81 మందికిగాను 79 మంది పాసయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ లో 86 మందికి గాను 76 మంది పాసయ్యారు. జెడ్పీ కోట ఉన్నత పాఠశాలలో 124 మందికి గాను 40 మంది, గుత్తి ఆర్‌ఎస్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 36 మందికి గాను 19 మంది, గుత్తి ఆర్‌ఎస్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 41 మందికి గాను 25 మంది, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల(గుత్తి)లో 174 మందికి గాను 86 మంది, జెడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 37 మందికి గాను 22 మంది, కేజీబీవీలో 36 మందికి గాను 25 మంది ఉత్తీర్ణులయ్యారు.

గుంతకల్లు రూరల్: మండలంలో మొత్తం 375 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 212 మంది ఉత్తీర్ణత సాధించారు.

గుంతకల్లుటౌన్: టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 181 మందికి గానూ 83 పాసైనట్లు హెచ్‌ఎం సావిత్రమ్మ తెలిపారు. రైల్వేహైస్కూల్‌లో 76 మందికి 58 మంది విద్యార్థులు పాసయ్యారు. రాజేంద్రప్రసాద్ మున్సిపల్ స్కూల్‌లో 230 మందికిగాను 99 మంది పాసయ్యారు. డాక్టర్ సరోజినినాయుడు మున్సిపల్ హైస్కూల్‌లో 98 మందికి 60 మంది, దాదాబాయి నౌరోజీ మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో 18 మందికి గానూ 12 మంది, సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో 50 మందికి గానూ 15 మంది ఉత్తీర్ణులయ్యారు.

పెద్దపప్పూరు: మండల వ్యాప్తంగా 302 మంది పరీక్షలు రాయగా 123 మంది ఉత్తీర్ణత సాధించారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ చంద్రనాయక్ పేర్కొన్నారు. మండలంలో 578 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 281 మంది విద్యార్థులు పాస్ అయ్యారన్నారు. పుట్లూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 55 శాతం మంది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు.

పామిడి: పదవ తరగతికి సంబంధించి శనివారం విడుదలైన ఫలితాల్లో మోడల్ స్కూల్‌కు సంబంధించి 96 మంది విద్యార్థులకు గాను 89 మంది ఉత్తీర్ణత సాధించడంతో సాధించారు. కేజీబీవీలో 33 మందికిగా గాను 24 మంది ఉత్తీర్ణత సాధించారు. పామిడి జెడ్పీహెచ్‌ఎస్‌లో 20 మందికి గాను 11 మంది, టీసీహైస్కూల్‌లో 204 మందికిగాను 90 మంది, ఖాదర్‌పేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 50 మందికి గాను 20 మంది, ఎద్దులపల్లి జెడ్పీహెచ్‌లో 76 మందికి గాను 24 మంది ఉత్తీర్ణులయ్యారు.

బుక్కరాయసముద్రం: పదో తరగతికి సంబంధించి మండలంలో 520 మంది పరీక్షలు రాయగా 242 మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో 31 మందికి గాను 12 మంది, కొర్రపాడు బాలికల గురుకుల పాఠశాలలో 77 మందికి 64 మంది, కేజీబీవీలో 43 మందికి 28 మంది, సిద్దరాంపురం జెడ్పీ హైస్కూల్‌లో 70 మందికి గాను 36 మంది పాసయ్యారు. రోటరీపురం జెడ్పీ హైస్కూల్‌లో 69 మందికి గాను 28 మంది, బీకేఎస్ జెడ్పీ హైస్కూల్‌లో 128 మందికి గాను 49 మంది, వెంకటాపురం జెడ్పీ హైస్కూల్‌లో 80 మందికి గాను 22 మంది, కొర్రపాడు జెడ్పీ హైస్కూల్‌లో 22 మందికి గాను ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు.

యాడికి: మండలంలో టెన్త్‌కు సంబంధించి 459 మందికి 244 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ కాశెప్ప తెలిపారు.

తాడిపత్రి అర్బన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. స్థానిక ప్రకాశం ఉన్నత పాఠశాలలో 140 మందికిగాను 88 మంది ఉత్తీర్ణులయ్యారు. జేసీఎస్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 61 మందికిగాను 35 మంది పాసయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 84 మందికిగాను 30 మంది, శ్రీసుధాశ్రీరాముల పాఠశాలలో 69 మందికిగాను 29 మంది ఉత్తీర్ణులయ్యారు.

పెద్దవడుగూరు : పదో తరగతి పరీక్షలకు సంబంధించి శనివారం విడుదలైన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలవ్యాప్తంగా 457 మందికి 342 మంది ఉత్తీర్ణత(75 శాతం) సాధించినట్లు ఎంఈఓ రాముడు తెలిపారు.

యల్లనూరు: ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కేజీబీవీ విద్యార్థులు 37 మందికిగాను 28 మంది(75 శాతం),వెన్నపూసపల్లి జెడ్పీహైస్కూల్‌లో 26 మందికి గాను 17 మంది(65 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

యల్లనూరు: చిలమకూరు ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశం కోసం ఈనెల 9 నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటపతి తెలిపారు. ప్రవేశ పరీక్ష జూన్ 11న ఉంటుందన్నారు.

తాడిపత్రి: ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాడిపత్రి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతిలో ప్రవేశాల కోసం జూన్ 11న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.